అటవీ అమరవీరుల సేవలు ఎనలేనివి

అటవీ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన డీఎఫ్ఓ నరసింహారావు

విశాలాంధ్ర-చింతపల్లి : అటవీ అమరవీరుల దినోత్సవం చింతపల్లిలో ఆ శాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు. స్థానిక డివిజనల్ అటవీ శాఖ అధికారి వై.వి, నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా అమరులైన అటవీ శాఖ అధికారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆ శాఖ ఉద్యోగులతో కలసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ గాంధీ కూడలి వద్ద మానవహారం నిర్వహించి అటవీ శాఖ అమరవీరులకు జోహార్లు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డీఎఫ్ఓ మాట్లాడుతూ అటవీ అమరవీరుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

సెరెంటికా రెన్యూవబుల్స్ నుంచి పది గిగా వాట్ల ప్రాజెక్ట్

విశాలాంధ్ర-పాడేరు : ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ, సెరెంటికారెన్యూవబుల్స్, ('సెరెంటికా' లేదా "కంపెనీ'), ఆంధ్రప్రదేశ్‌లో 10 గిగావాట్ల (జిడబ్ల్యు) సామర్థ్యంతో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, 2030 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంతో, రాష్ట్ర హరిత లక్ష్యాలకు దోహదపడేందుకు సెరెంటికా వంటి పరిశ్రమ ప్రముఖులకు మార్గాలను తెరుస్తోంది. ఈ 10 గిగావాట్ ప్రాజెక్టుల ద్వారా, సెరెంటికా ఈ ప్రాంతంలో స్థిరమైన పారిశ్రామిక వృద్ధికి పునాదిని వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంపై సెరెంటికారెన్యూవబుల్స్ చైర్మన్ ప్రతీక్ అగర్వాల్ మాట్లాడుతూ అపారమైన పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ఆంధ్రప్రదేశ్ కలిగి ఉంది. మా 10 గిగావాట్ ప్రాజెక్టులు ఆ సామర్థ్యం వినియోగించటానికి వేసిన ఒక సాహసోపేతమైన ముందడుగుగా నిలుస్తుంది. ఈప్రాజెక్ట్ ఆధారపడతగిన రీతిలో 24గంటలూ హరిత విద్యుత్ ను అందిస్తుంది. ఇది ప్రాంతీయ వృద్ధికి, భారతదేశపు పర్యావరణ అనుకూల, ఇంధన-సురక్షిత భవిష్యత్తు లక్ష్యాలకు మద్దతు ఇస్తుందని అన్నారు. సెరెంటికా రెన్యూవబుల్స్, సీఈఓ అక్షయ్ హిరానందని మాట్లాడుతూ మా 10 గిగా వాట్ అభివృద్ధి, సంక్లిష్టమైన పునరుత్పాదక ప్రాజెక్టులను ప్రణాళిక బద్ధంగా అమలుచేస్తాం అన్నారు.

సర్పంచ్ చొరవతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలోని టోకురు పంచాయతీ పరిధి ముప్వం వలస గ్రామంలో ఉన్న విద్యుత్ స్థంభాలు మరమ్మతు గురై కూలిపోయే ప్రమాదంలో ఉన్నాయని సర్పంచ్ కిల్లో మోసియా పరిశీల అనంతరం వచ్చిన వార్త కథనాలను స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు మరమతుకురైన స్థమలను తొలగించి ఆదివారం రెండు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. విద్యుత్ శాఖ అధికారులకు సర్పంచ్ గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

మండల పరిషత్ నిధుల దుర్వినియోగంపై సమగ్ర దర్యాప్తు జరపాలి

ఉమ్మడి విశాఖ జిల్లాల సీఈవో నారాయణమూర్తి
దర్యాప్తు అధికారిగా డిప్యూటీ సీఈఓ రాజకుమార్ నియామకం

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెంకొత్తవీధి మండలంలోని మండల ప్రజా పరిషత్ నిధులు భారీఎత్తున దుర్వినియోగం జరిగాయని దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలంటూ వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలకు ఉమ్మడి విశాఖ జిల్లాల జిల్లా పరిషత్తు సీఈవో నారాయణమూర్తి స్పందించారు. ఈ మేరకు 2021 నుండి 2024 వరకు మండల ప్రజా పరిషత్‌కు వచ్చిన నిధులు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నిధుల వినియోగంపై సమగ్ర దర్యాప్తు చేసి అల్లూరి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ మేరకు ఉమ్మడి విశాఖ జిల్లాల జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్‌ను విచారణ అధికారిగా నియమించామని ఆయన పేర్కొన్నారు. 2021 నుండి 2024 వరకు మండల ప్రజా పరిషత్‌కు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు భారీ ఎత్తున పనులు చేపట్టకుండానే స్వాహా చేశారని పలువురు ప్రజాప్రతినిధులు ఆరోపించిన నేపథ్యంలో జడ్పీ సీఈవో నారాయణమూర్తి స్పందించి వెంటనే విచారణకు ఆదేశాలు జారీ చేశారు. కాగా డిప్యూటీ సీఈవో రాజకుమార్ విచారణ రిపోర్టు అందిన వెంటనే దానిని అల్లూరి జిల్లా కలెక్టర్ చర్యలు నిమిత్తం అందజేస్తామని జెడ్పి సీఈఓ నారాయణమూర్తి తెలిపారు.

జల్ జీవన్‌తో ప్రతి ఇంటికి తాగునీరు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: జల్ జీవన్ మిషన్ పథకంతో ప్రతి ఇంటికి సురక్షితమైన తాగు నీరు కల్పించడం జరుగుతుందని అరుకు పంచాయతీ సర్పంచ్ జీ.శారద చెప్పారు. ఆ పంచాయతీ నేరేడువలస గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రావిటీ పథకం మంజూరు కావడంతో ఆదివారం ఆమె శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఆ గ్రామంలోని సుమారు 100 గిరిజన కుటుంబాలకు గృహాలకు నీటి సమస్య తీరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ ఏఈఈ మహేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయకి నామినేటెడ్ పదవులతో కూటమి నాయకుల హర్షం

విశాలాంధ్ర-అనంతగిరి : కూటమి ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవులు అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గానికి ఇద్దరిని నియమించడం తో కూటమి నాయకులు ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారు. శనివారం నాడు ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో అరకులోయ నియోజక వర్గం నుంచి జీసీసీ చైర్మన్‌గా కిడారి శ్రావణ్ కుమార్‌ను, ఆర్టీసీ విజయనగరం రీజినల్ డైరెక్టర్‌గా సియ్యారి దోన్నుదొరలకు పదవులు కేటాయించడంతో అరకులోయ నియోజకవర్గ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్య వాదాలు తెలుపుతున్నరు. అనంతగిరి మండలంలో ఉన్న నాయకులు బాణాసంచా కాల్చి పండగ వాతావరణం నెలకొల్పారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు డివిజన్ లో ఉన్న పాడేరు, అరకులోయ అసెంబ్లీ నియోజక వర్గాల్లో వైసిపి ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే. అదే విధంగా స్థానిక సంస్థల్లో కూడా ఈ ప్రాంతం వైసిపి హవా నడుస్తోంది. దీన్ని బట్టి రాష్ట్రంలో అధికారం ఉన్న స్థానికంగా ఎటువంటి అధికార కార్యక్రమాలలో కూటమి నాయకులు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. దీనివల్ల కూటమి అభిమానుల పనులు సక్రమంగా జరగట్లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్టులు ఇద్దరికీ కేటాయించడం ఇకపై వీరి ద్వారా కూటమిని నమ్ముకున్న ప్రజలు సమస్యలు పరిష్కారం చేయవచ్చని అలాగే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయొచ్చని స్థానిక నాయకులు ఆశభావము వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడు రెండు నియోజకవర్గాల్లో ఒకటి తెలుగుదేశం రెండవది బిజెపికి కేటాయించడంతో పార్టీ నాయకులు గ్రూపులుగా ఏర్పడి సక్రమంగా పనిచేయలేదని విమర్శలకు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటివరకు వేచి చూసిందని పుకార్లు వినిప స్తున్నాయి. ఇప్పటికైనా గ్రూపులు మానుకొని పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కుటమి అభ్యర్థులు గెలుపుకు కృషిచేసే ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి బహుమతిగా ఇవ్వాలనీ అభిమానులు కోరుకుంటున్నారు. ఏది ఏమైనా గతంలో స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావు తెలుగుదేశం పార్టీలో చేరి అరకులోయ నియోజకవర్గ ని అభివృద్ధి పదములో పరిగెట్టించే విధంగా ఇప్పుడు వీరద్దరు అభివృద్ధికి కృషి చేస్తారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలి

- నిర్వాసితులను న్యాయం జరిగే వరకు సీపీఐ పోరాటం
- రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వివి సత్యనారాయణ మూర్తి (నాని)

విశాలాంధ్ర-ఎటపాక : ఆదివారం ఎటపాకలో సీపీఐ ముంపు మండలాల సీపీఐ నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి కందుకూరి స్వర్ణ, అధ్యక్షురాలిగా వహించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పోలవరం నిర్వశితుల సమస్యలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ఎత్తు 41 అడుగుల వరకే నిర్మిస్తామని అంటున్నారని, అదే జరిగితే నిర్వశితులు అన్యాయమైపోతారన్నారనీ, ఈ విషయంపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, దృష్టికి తీసుకెళ్లి నిర్వాసితులందరికి న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటామన్నారు. నిర్వాసితుల సమస్య పరిష్కారం కొరకు ముంపు మండలాల్లో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అన్ని మండలాల నిర్వశితులతో డిసెంబర్ 10వ తేదీన ఎటపాక మండలంలో బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కంటే రాజు, సర్పంచ్ గడ్డం భద్రమ్మ, ఉపసర్పంచ్ వాసం రాము, మాజీ ఎంపీటీసీ పద్దసత్తెమ్మ, జాతీయ కార్యవర్గ సభ్యులు దేగ ప్రభాకర్ రాష్ట్ర సమితి సభ్యులు మునీర్, వేలేరు పాడు మండల కార్యదర్శి బాడిశా రాము, కుకునూర్ మండలం కార్యదర్శి చారి, ఎటపాక మండల కార్యదర్శి యాలిశాల నాగరాజు, కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీను, వి ఆర్ పురం మండల కార్యదర్శి ఏసు, చింతూరు మండల కార్యదర్శి చిచ్చడి మురళి, గిరిజన సంగం రాష్ట్ర కార్యదర్శి కారం దారయ్య, వల్లభనేని సత్యనారాయణ, బలుసు పాపారావు, వరద బ్రహ్మం, గద్దం వెంకటేష్, పిట్టా ప్రసాద్, లక్ష్మయ్య, కురుమల వెంకటేశ్వర్లు, మడివి కామయ్య, కారం వెంకటేశ్వర్లు, రంజాన్ కామేశ్వరరావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

బోర్ల మరమ్మతులతో నీటి సమస్యకు పరిష్కారం

ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు

విశాలాంధ్ర-చింతపల్లి : మరమ్మతులకు గురై గడచిన ఐదు నెలలుగా నీరిందించలేని రెండు బోర్ లను మరమ్మత్తుల నిర్వహించు వినియోగంలోకి తీసుకురావడం జరిగింది అని ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గె సత్తిబాబు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కొండవంచల గ్రామంలో త్రాగునీరు అందించే రెండు బోర్లు మరమ్మతులకు గురై గడచిన ఐదు నెలలుగా నీటి కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రజా ప్రతినిధిగా ప్రజల ఇబ్బందులను చూసి చలించిన తాను సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఎట్టకేలకు బోర్లను మరమ్మతులు నిర్వహించి వినియోగంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం పుష్కలంగా నీరు వస్తుందని, దీంతో గ్రామస్తులలో (ముఖ్యంగా మహిళలలో) ఆనందం వెల్లి విరిసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీ సభ్యుడు బేరా సత్యనారాయణ, వి చిన్నబ్బాయి కొండవంచల గ్రామస్తులు పాల్గొన్నారు.

బొలెరో వ్యాన్ బోల్తా... ఒకరు మృతి

పలువురికి గాయాలు

విశాలాంధ్ర-అనంతగిరి : దేవుని దర్శనం కోసం వెళ్లి వస్తుండగా వ్యాన్ బోల్తా పడిన ఘటనలో యువకుడు మృతిచెందగా 19 మంది గాయపడ్డారు దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం గనిశెట్టి పాలెం గ్రామానికి చెందిన సుమారు 20 మంది బొలెరో వ్యాన్లు ఎగువ కొండపర్తి గ్రామంలో ఉన్న వైకుంఠగిరి వెంకటేశ్వరస్వామి ఆలయ దర్శనం కోసం వెళ్లి తిరిగి వస్తుండగా నరసరాజపురం సమీపంలో వ్యాన్ బోల్తా పడింది. బ్రేకులు పనిచేయక పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు క్షతగాత్రులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో వ్యాన్లో ఉన్న 20 మంది గాయపడగా వీరిని 108, ఇతర వాహనాల్లో శృంగారపుకోట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈలోగా సూరిరెడ్డి కిరణ్ అనే యువకుడు మృతిచెందగా మిగతా 19 మందికి గాయాలయ్యాయి. వీరందరికీ ప్రథమ చికిత్స అందించిన అనంతరం సుమారు 12 మందిని విజయనగరం మెరుగైన వైద్యం నిమిత్తం రిఫర్ చేయగా ఆరుగురికి ఎస్.కోట ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు బంధువులు చెప్పారు. రిఫర్ చేసిన 12 మందిలో కొందరి ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలుస్తుంది. క్షతగాత్రులను స్థానికంగా ఉన్న తెదేపా నాయకులు పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలని ఆసుపత్రి సిబ్బందిని కోరారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 104 ఉద్యోగులు ధర్నా

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : గత16 సంవత్సరాలు నుండి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కరోనా కష్ట కాలంలో, ఎన్నో ప్రకృతి విపత్తులలో వచ్చిన సమయంలో కూడా మేము ఇబ్బందులు పడయినా ప్రజలకు మెరుగు అయిన సేవలు అందించామని,న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ 104 ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దర్రు ఆనందరావు, చప్పా ప్రసాదరావు, దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రతినెల సక్రమంగా జీతాలు చెల్లించాలని, జీతాలు రాక ఆర్థికంగా ఉద్యోగులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, కుటుంబ పోషణ కష్టంగా ఉందని కావున ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామన్నాను. 104 వాహనాలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించాలని, తద్వారా తక్కువ ఖర్చుతో కేవలం 50,000/- రూపాయలతో ఈ సర్వీస్ లను నిర్వహించవచ్చన్నారు. 104 సర్వీసులో పనిచేస్తున్న డిఎస్సీఆర్వోఆర్ (డిస్ట్రిక్ సెలెక్షన్ కమిటీ రూల్ ఆఫ్ రిజర్వేషన్) ద్వారా నియమించి సుదీర్ఘంగా సేవలందిస్తున్న 326 మంది సీనియర్ డ్రైవర్లను ఇతర వైద్య శాఖలలో కాంట్రాక్టు పద్ధతిలో నియమించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలన్నారు.2020 సంవత్సరములో విధుల్లో చేరిన డ్రైవర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగులకు భద్రత కల్పించి జీవో నెంబర్-7 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు.అరబిందో యాజమాన్యం నిర్లక్షంగా వ్యవహరించి ఇవ్వకుండా ఉన్న ఇంక్రిమెంట్లు ఎరియార్ల రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఎఫ్&ఈఎస్ఐలు అరబిందో యాజమాన్యం వాటా యాజమాన్యమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇప్పటివరకు వసూలు చేసిన యాజమాన్యం వాటా ఇప్పించా లని, జీవో నెంబర్ 44, 59 ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ గతంలో పాతయాజమాన్యమే కట్టిందని తెలిపారు.104 ఉద్యోగులకు ప్రతినెల సక్రమంగా జీతాలు చెల్లించాలన్నారు. వాహనల ఫిట్, ఇన్సూరెన్స్ వెంటనే చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న104 సిబ్బంది, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

- చప్ప ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి, 104 సేవలు, సీతానగరం

2020 సంవత్సరములో విధుల్లో చేరిన డ్రైవర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగులకు భద్రత కల్పించిన జీవో నెంబర్ 7 ఇచ్చి దానిప్రకారం వేతనాలు చెల్లించాలని, 104 సర్వీసులు ప్రభుత్వమే గతంలో మాదిరిగా నిర్వహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలద్వారా నిర్వచించాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, అందరినీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా నియమించా లని, కంపెనీ వారినుంచి రావలసిన బకాయిలు అనగా ఇంక్రిమెంట్లు, పి ఎఫ్ వంటివి అన్ని కంపెనీ నుంచి ప్రభుత్వమే ఇప్పించాలని కోరారు.

- డి ఆనందరావు, జిల్లా ప్రెసిడెంట్, 104 సర్వీసులు

2020 సం.లో విధుల్లో చేరిన డ్రైవర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగులకు భద్రత కల్పించి జీవో నెంబర్ 7 ప్రకారం వేతనాలు చెల్లించాలని, 104 సర్వీసులు ప్రభుత్వమే గతం లో మాదిరిగా నిర్వహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా నిర్వచించాలి. దీనిద్వారా అతి తక్కువ ఖర్చుతో కేవలం 50వేల రూపాయలతో ఈసర్వీసులను నిర్వహించవచ్చునని తెలిపారు.

- దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు, 104 సేవలు, పార్వతీపురం.

104 సర్వీసులో పనిచేస్తున్న (డిస్ట్రిక్ సెలెక్షన్ కమిటీ రూల్ ఆఫ్ రిజర్వేషన్) ద్వారా నియమించి సుదీర్ఘంగా సేవలందిస్తున్న 326 మంది సీనియర్ డ్రైవర్లను ఇతర వైద్య శాఖలలో కాంట్రాక్టు పద్ధతిలో నియమించాలని, అదే విధంగా 74 మంది డ్రైవర్లు (ఆర్.ఓ.ఆర్.డి.ఎస్సీ) ద్వారా నియమితులులై వారి స్లాబ్ అమలు చెయ్యాలన్నారు. న్యాయపరమైన డిమాండ్లన్నింటిని పరిష్కరించా లని ఆయన తెలిపారు. తామెంతో కష్టపడి ప్రజలకు మెరుగైన సేవలు అందజేస్తున్నామని తెలిపారు.

అధికారులు పాల్గొనని మండల సమావేశాలు ఎందుకు? : సర్పంచ్‌ల బహిష్కరణ

విశాలాంధ్ర-సీతంపేట : స్థానిక వైటిసి కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులు గైరుహాజరు కావడంతో సర్పంచులు ఎంపీటీసీలు నిరసన తెలియజేస్తూ సమావేశంలో పాల్గొనకుండా బహిష్కరించారు. వైటీసీ సమావేశ మందిరంలో ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు 53 పంచాయతీలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు తమ పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను ప్రస్తావించడానికి సమావేశానికి హాజరయ్యారు అయితే సమావేశానికి కీలక శాఖలకు చెందిన అధికారులు ఎవరు హాజరు కాలేదు ఎంపీడీవో గీతాంజలి సెలవు పెట్టడంతో ఈవో పిఆర్డి కే. సత్యం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు అయితే సమావేశానికి అధికారులు రాకపోవడం తాము సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ఇలాంటి సమావేశాలు ఎందుకు ఏర్పాటు చేశారని తమ సమయాన్ని వృథా చేసి ఇలాంటి మండల సమావేశాలు ఏర్పాటు చేయడం సర్పంచులను అవమానించడమే అవుతుందని పలువురు సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు గడిచిన మూడున్నర సంవత్సరాలుగా తాము పంచాయితీల్లో ఏ పని చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నామని కనీసం మండల సమావేశంలోనైనా తమ సమస్యలను తెలియజేసుకోవడానికి అవకాశం లేకుండా పోతుందని సర్పంచులు ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేస్తూ సమావేశాన్ని బహిష్కరించారు. దీంతో చేసేది ఏమీ లేక సమావేశం ముగించేయడంతో సర్పంచులు నిరాశతో వెనుగుతిరిగారు అధికారులు గైర్హాజరు అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లి అధికారులు మండల పరిషత్ సమావేశాన్ని విశ్వమరించి పాల్గొనకపోవడం వలన సభ్యులకు ఎటువంటి అభివృద్ధికి సంబంధించి సమాచారం లేకపోవడం ఇబ్బందికరమన్నారు సమావేశానికి హాజరుకాని శాఖ అధికారులపై కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ సర్పంచులకు హామీ ఇచ్చారు.

విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బెలగాం : విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గరుగుబిల్లి మండలం పెదగుడబ గ్రామానికి చెందిన పత్తిగూళ్ళ రమేష్‌కు చెందిన కిరాణా షాపు కరెంట్ షార్ట్ సర్క్యూట్ వలన దగ్ధమయ్యింది. తన తమ్ముడైన పత్తిగూళ్ళ ధర్మారావు ప్రైవేటు ఎలక్ట్రీషియన్ కావడంతో అతనిని పిలిచి సప్లై ఆపమని అడుగగా లైన్ మ్రాన్ అనుమతి తీసుకుని లైన్ ఆఫ్ చేసి ఎలక్ట్రికల్ స్తంభం ఎక్కి సర్వీసు వైరు కట్ చేసి క్రిందకు దిగుతుండగా ఎలక్ట్రిక్ షాక్ గురై స్తంభంపై నుండి క్రింద పడ్డాడు. ఈ సంఘటనలో ధర్మారావుకు తీవ్ర గాయాల య్యాయి. గమనించిన స్థానికులు ఆటోలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకుని రాగా వైద్యులు చికిత్స అందించారు. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు ఔట్ పోస్టు ఎఎస్ఐ నిమ్మకాయల భాస్కరరావు తెలిపారు.

పిక్నిక్‌ల పేరిట విహార స్థలాలకు యువత

విశాలాంధ్ర-సీతానగరం : కార్తీక మాసం వచ్చిందంటే చాలు భక్తితో పూజలు చేస్తూ, ఆధ్యాత్మికతను పెంపొందించుకోవడమే గాక యువత విహార స్థలాలకు కూడా వెళ్లడం సర్వత్రా కనిపిస్తుంది. కార్తీక మాసంలో ఆదివారం ఎప్పుడు వస్తుందా అని యువతీ యువకులు వేచి చూడటం గమనార్హం. అన్ని వర్గాల వారు మానసిక ప్రశాంతత కోసం దూరప్రాంతాలకు, విహారయాత్రలకు, తోటల వద్ద జరిగే పిక్నిక్ లకు, నదీ ప్రాంతం వద్ద జరిగే పిక్నిక్ లకు, ఆలయాల వద్ద జరిగే పిక్నిక్ లకు తరలి వెళ్లడం స్పష్టంగా కనిపిస్తుంది. ఆదివారం నాడు మండలంలోని జోగంపేట గ్రామంలో ఉన్న రిసార్ట్ యువతతో కిలకెలలాడింది. దీంతోపాటు సీతానగరం సువర్ణముఖీ నదీ తీరంలో పలుతోటలలో, పలు ప్రదేశాల్లో పిక్నిక్‌లు జరిగాయి. ఏదేమైనా కార్తీకమాసం అంటే భక్తికి, భుక్తికి కీలకమైన మాసముగా చెప్పవచ్చును. ఈ నెల రోజులపాటు పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాలతో, పూజలతోపాటు విహార యాత్రలతో ప్రజలు గడుపుతారు. యువతీ యువకులు కూడా ఆనందోత్సవాలతో గడుపుతా రని చెప్పడంలో సందేహం లేదు.

నితిన్ కుటుంబానికి ఆర్థిక సాయం మంజూరు చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు

విశాలాంధ్ర-కురుపాం : అనారోగ్యంతో చికిత్స పొందుతూ కెజిహెచ్ లో మరణించిన కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి నిమ్మక నితిన్(9)కుటుంభానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం మంజూరు చేయాలని సిపిఐ మన్యం జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథ రావు ,సహాయ కార్యదర్శి తోట జీవన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు రావాడరామభద్రపురం (నిమ్మల జీవన్), కురుపాం (నిమ్మక నితిన్) కి చెందిన ఇద్దరు విద్యార్థులు ఒకే రోజు మరణిస్తే ఒకరికి మాత్రమే ఐటిడిఎ లక్షరూపాయలు అందజేసి రెండు వారికి సహాయం అందించక పోవడం లో ఆంతర్యం ఏమిటి... ఆ విద్యార్థి ది ప్రాణం కాదా... ఆతల్లితండ్రులది గర్భశోకం ఈ అకాలమరణం మిగల్చలేదా... ఈ వివక్షత దేనికని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని సిపిఐ మన్యం జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు డిమాండ్ చేశారు.

'జట్టు' ఫౌండేషన్ సేవలు అభినందనీయం : కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్ : స్వచ్ఛ సుందర పార్వతీపురంలో జట్టు ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినంద నీయమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ కితాబిచ్చారు. ఆదివారం పట్టణంలో గల జట్టు ఆశ్రమం నిర్వహిస్తున్న వేస్ట్ మేనేజ్మెంటు కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే మన ఆలోచనలు కూడా మంచిగా ఉంటాయని, దాన్ని ఆచరణలో జట్టు ఫౌండేషన్ చూపిస్తున్నదని కలెక్టరు తెలిపారు. స్వచ్ఛ సుందర పార్వతీపురంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వీటితో పాటు అనేక కార్యక్రమాలను చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగా వేస్ట్ మేనేజ్మెంటు కార్యక్రమం ద్వారా ఈ ఫౌండేషన్ నూరు శాతం అమలుచేయడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. జట్టు అనుసరిస్తున్న తీరు అభినంద నీయమని, ఇటువంటి కార్యక్రమాలు మిగిలిన వారికి స్ఫూర్తిగా నిలుస్తాయని కొనియాడారు. జట్టు ఆశ్రమం వ్యవస్థాపకులు వెనిగొండ్ల పద్మజమ్మ మాట్లాడుతూ స్వచ్ఛసుందర పార్వతీపురం లక్ష్యంగా తమ ఆశ్రమం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో డి.పారునాయుడు, సిహెచ్ పారునాయుడు, ఎ.కైలాసరావు, ఎ.ఈశ్వరరావు, ఎన్. హేమంత్, పవన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మన్యానికి మొండి చేయి...!

కూటమి ప్రభుత్వంలో దక్కని నామినేటెడ్ పదవులు
గత ప్రభుత్వమే మేలు అంటున్న ఆశావాహులు

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: కూటమి ప్రభుత్వం పార్వతీపురం మన్యం జిల్లాకి మొండిచేయి చూపించిందననడంలో అతిశయోక్తి లేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టేందుకు జిల్లాలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు ఎంతో కృషి చేసి విజయాన్ని చేజెక్కించుకున్నారన్న విషయం ప్రజలకు తెలిసిందే. అయితే కృషికి తగ్గట్టుగా నామినేటెడ్ పదవులు వరిస్తాయని జిల్లాలోని పార్వతీపురం, సాలూరు, కురుపాం, పాలకొండ నియోజకవర్గాల్లోని మూడు పార్టీలకు సంబంధించిన నాయకులు ఆశల పల్లకిలో ఊగిసలాడారు.అయితే ఈ నాయకులకు కూటమి ప్రభుత్వం నిరాశనే మిగిల్చింది.ఇప్పటికే నామినేటెడ్ పదవులను రెండు జాబితాలో ప్రభుత్వం ప్రకటించింది. మన్యం జిల్లాలో ఎవరిని ఎంపికచేయకపోవడం పట్ల,జిల్లాకు ప్రాధాన్యత కల్పించకపోవడంతో వారు అసహనానికి గురవుతున్నారని,గత వైసిపి ప్రభుత్వంలో ఈ జిల్లాకు టీడ్కో చైర్మన్,కాపు కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్, కళింగ వైశ్య డైరెక్టర్, గాండ్ల తెలుకలి, బలిజ, చర్మకార డైరెక్టర్‌తో పాటు పలు కార్పొరేషన్ డైరెక్టర్లను వైసిపి ప్రభుత్వం ఇచ్చి నాయకులకు గుర్తింపునిచ్చిందని, ఈ కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలు నాయకులకు కనీస గుర్తింపు లేకుండా నామినేట్ పదవులో స్థానం కల్పించలేదన్న వాదన వినబడుతోంది. వెనుకపడ్డ ఈ జిల్లాను, కూటమి ప్రభుత్వంలో నేతలను గుర్తించి, నామినేటెడ్ పదవులు ఇచ్చి కార్యకర్తలకు ఒక భరోసా కల్పించాలని జిల్లాకు చెందిన పలువురు కూటమి నాయకులు ఆశతో ఎదురు చూస్తున్నారు.

మన్యంలో జేఏసీ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-సీతంపేట : మన్యంలో ఆదివాసి జేఏసీ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం స్థానిక గిరిజన సామాజిక భవనంలో జెఏసి చైర్మన్ కే ధర్మారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికల్లో జేఏసీ అధ్యక్షులుగా బిడ్డక శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా రామస్వామి, ఉపాధ్యక్షులుగా సవర సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా సవర చిరంజీవులు, ఉప కార్యదర్శి నిమ్మక తిరుపతిరావు, సహాయ కార్యదర్శి సవర లక్ష్మణ్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు కమిటీ కార్యదర్శులుగా తిరుమలరావు, చంటి గంగారావు, లక్ష్మణరావు, గణేష్, ఎన్నుకోగా కోశాధికారిగా నూరిబాబు, జమరాజు, మోహన్ పాల్ ఉమామహేశ్వర రావు అధ్యయి, సింహాచలం, ధర్మారావు, ఆదిలక్ష్మి, ఆనందరావు, కాంతారావులను ఎన్నుకున్నారు. మీడియా సమన్వయ కర్తగా కొండగొర్రి భాస్కర్‌రావు బిడ్డిక రామ్మోహన్ రావు, కార్యదర్శి వినోద్ ఎన్నుకొన్నారు. వీరంతా జీవో నెంబర్ 3 అమలు, ప్రత్యేక డీఎస్సీ వంటి అంశాలపై ప్రధానంగా పోరాడవలసిన అవసరం ఉంటుందన్నారు సభ్యులకు తెలియజేశారు.

కోయ పూర్భమ్ సదస్సును జయప్రదం చేయండి

ఆదివాసి సంక్షేమ పరిషత్, రాష్ట్ర అధ్యక్షుడు బంగారు

విశాలాంధ్ర-చింతూరు : కోయ పూర్భమ్ సదస్సు ను జయప్రదం చేయాలని ఏవిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు బంగారు వెంకటేశ్వర్లు కోరారు .ఆదివారం చింతూరు లోని సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్లో ఏర్పాటు చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివాసి నిరుద్యోగుల ఉద్యోగాల కోసం ప్రత్యేకమైన చట్టాలను తయారు చేసి శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అలానే భారత రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ ప్రకారంగా పీసా చట్టాన్ని అమలు చేయాలని అలానే ఆదివాసుల గ్రామ పరిపాలన వ్యవస్థను బలోపేతం చేయడానికి గ్రామ పెద్దలు, పూజలు, ఏపార్లు వ్యవస్థకు, హిందూ, ముస్లిం, క్రైస్తవుల మత పెద్దలకు ఇచ్చే గౌరవ వేతనం షెడ్యూల్ ప్రాంతాల్లో కూడా వీరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు వలన ఆదివాసీ కోయ, కొండ రెడ్డి తెగల సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలు అలవాట్లు ఆచారాలను కనుమరుగవుతున్నాయి కాబట్టి వారికి మెరుగైన ప్యాకేజీని కల్పించి పునరా వాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత ప్రతి కుటుంబానికి అమరావతిలో రైతులకు ఇచ్చిన ప్యాకేజీని పోలవరం ప్రాజెక్టులో అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని పీసా చట్టం అమలు చేయాలని ప్రభుత్వానికి కోరారు. బిర్సా ముండ జయంతి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఆదివాసి గ్రామ పెద్దల సమావేశం చదలవాడ, గూడూరు, కొత్తపల్లి, మోతుగూడెం పంచాయతీలకు చెందిన గ్రామ పెద్దలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనె%శీ% చిన్న వీరభద్ర, ,శీలం కృష్ణ, పులి వీరయ్య, తుమ్మల దుర్గా రెడ్డి, సోడి రాఘవయ్య, లక్ష్మణరావు, మినప నాగేశ్వరావు, రవ్వ ప్రసాద్,గొంది లక్ష్మన్, కుంజా శ్రీను, కారం సంకురమ్మ, సోడి సత్యవతి, సోడి బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో బీసీలకు గుర్తింపు ఇవ్వని కూటమి ప్రభుత్వం : బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలోని బీసీ నాయకులకు కూటమి ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వలేదని బిజెపి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి. శ్రీనివాసరావు ఆరోపించారు. ఆదివారం స్థానిక లయన్స్ కల్యాణ మండపంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్వతిపురం నియోజకవర్గం ఎస్సీ కులానికి, సాలూరు కురుపాం పాలకొండ నియోజకవర్గాలు ఎస్టి కులానికి రిజర్వ్ కాబడ్డాయన్నారు. గడచిన సాధారణ ఎన్నికలలో ఈ నాలుగు నియోజక వర్గాల్లో కూటమి ప్రభుత్వ అభ్యర్థులను గెలిపించుకునేందుకు బిజెపి, జనసేన, టిడిపి పార్టీలకు చెందిన అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేసిన విషయం కూటమి ప్రభుత్వం మరిచిపోయిందా అని ప్రశ్నించారు. జిల్లా నుంచి ఎన్డీఏ కూటమి నాయకులు ఎంతో కష్టపడి నలుగురు ఎమ్మెల్యేల గెలుపునకు కృషి చేశారన్న విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. వైసిపికి ఎదురెళ్లి ఎన్నో కేసులు పెట్టించుకుని కష్టపడిన టిడిపి బిజెపి జనసేన నాయకులకు ఇటీవల కూటమి ప్రభుత్వం విడుదల చేసిన రెండు జాబితాలలో నామినేటెడ్ పదవులు దక్కకపోవడం నిరాశకు గురి చేసిందని తన వ్యక్తిగత అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం లేని మన్యం జిల్లాలో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పునరాలోచన చేసిమన్యం జిల్లాకు తగిన ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ సొండి సంజీవి మాస్టర్, తదితరులు ఉన్నారు.

ఎన్‌సిసి యూనిట్ ఏర్పాటుకు కృషి చేయండి

ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రాలు సమర్పించిన డిగ్రీ కళాశాల గ్రంథాలయ అధికారి జగత్‌రాయ్

విశాలాంధ్ర-చింతపల్లి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ సి సి యూనిట్ ఏర్పాటుకు కృషి చేయాలని అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనూజరాణి, పాడేరు శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు లను మర్యాదపూర్వకంగా కలసి కోరడం జరిగిందని డిగ్రీ కళాశాల గ్రంథాలయ అధికారి తాంగుల జగత్ రాయ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో 6 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయని, ఏ కళాశాలలోనూ ఎన్‌సిసి యూనిట్ ఏర్పాటు చేయలేదన్నారు. జిల్లాలో ఎన్ సీ సీ యూనిట్ లేకపోవడం వలన గిరిజన విద్యార్థులు పోలీస్, ఆర్మీ, మిలటరీ వంటి రక్షణ రంగాలలో ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారన్నారు. మన్య ప్రాంతానికి సుదూర ప్రాంతమైన విశాఖపట్నంలో ఎన్‌సీసీ ఉన్నప్పటికీ గిరిజన ప్రాంత విద్యార్థులు అందులో చేరేందుకు దూరం కావడం వలన ఆసక్తి చూపడం లేదన్నారు. అల్లూరి జిల్లాలో ఎన్‌సీసీ ఏర్పాటుకు చింతపల్లి ప్రాంతం అనుకూలమని, ఇక్కడ ఎన్‌సీసీ ఏర్పాటుకు చొరవ చూపాలని ఇప్పటికే అల్లూరి జిల్లా కలెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, కేంద్ర విమానయాన శాఖ మంత్రికి వినతి పూర్వకంగా కోరడం జరిగిందన్నారు. అల్లూరి జిల్లాలో ఎన్‌సీసీ ఏర్పాటుకు స్థానిక ప్రజా ప్రతినిధులైన అరకు పాడేరు ఎమ్మెల్యేలు తమ వంతు కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసి ఎన్‌సీసీ ఏర్పాటు వలన ఈ ప్రాంత యువతకు కలిగే మేలును వారికి వివరించడం జరిగిందన్నారు. స్పందించిన ఎంపీ తనుజారాణి, ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజులు పెద్ద మనసుతో ఈ ప్రాంతంలో ఎన్‌సిసి ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

అల్లూరి జిల్లాలో 'సోలార్ కుంభకోణం' నిజాలు నిగ్గు తేల్చండి!

- కోట్ల రూపాయల కుంభకోణంకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోండి
- అల్లూరి జిల్లా కలెక్టర్‌కి ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం!
- జనసేన పార్టీ అరకు పార్లమెంటు ఎగ్జిక్యూటివ్ సెంబర్ గొర్లె వీర వెంకట్, మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు

విశాలాంధ్ర-జీకే వీధి : అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం కొత్త వీధి కొయ్యూరు చింతపల్లి మండలాలలో జరిగిన సోలార్ బ్యాటరీల కుంభకోణంపై నిజాలు నీగ్గు తేల్చాలని బాధితులు ఎవరైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ అరుకు పార్లమెంటు ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లె వీర వెంకట్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ సోలార్ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో కొందరు వైసిపి నాయకులు కీలక పాత్ర పోషించి సోలార్ కుంభకోణానికి పాల్పడ్డారని గూడెం కొత్త వీధి చింతపల్లి మండలాలలో భారీ స్థాయిలో ఈ సోలార్ కుంభకోణం జరిగిందని దీనిపై పోలీస్ శాఖ సమగ్ర దర్యాప్తు జరిపి నిజా నిజాల నిగ్గు తేల్చి బయట పెట్టాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు కోట్ల రూపాయల విలువ కలిగిన సోలార్ బ్యాటరీలను అమాయక ఆదివాసి గిరిజన నగలు మధ్యపెట్టి కొందరు సోలార్ బ్యాటరీ దొంగలు వాటిని మైదాన ప్రాంతాలకు తరలించి లక్షల రూపాయలకు విక్రయించుకున్నారని ఇందులో పాత్రలు పాత్ర దారులపై చర్యలు తీసుకొని వారి వద్ద నుండి తిరిగి రికవరీ చేయించాలని లేదా చట్ట ప్రకారం వారికి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రాంతాలలో ని మారుమూలకొండ ప్రాంతాలలో నివసించే గిరిజనులకు కరెంటు సదుపాయం కల్పించాలని లక్ష్యంతో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ సోలార్ బ్యాటరీల ద్వారా కరెంటు సౌకర్యాన్ని కల్పించిందని అయితే వాటి నిర్వహణ గత వైసిపి ప్రభుత్వ హయాంలో సక్రమంగా చేపట్టక పోవడం పలు గ్రామాలలో విద్యుత్తు సదుపాయం కలగడం వంటి కారణాల వలన కోట్ల రూపాయల విలువ కలిగిన సోలార్ పరికరాలు గ్రామాలలో నిరుపయోగంగా ఉండడాన్ని గుర్తించి వాటిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని లక్ష్యంతో కొంతమంది నాయకులు పథకం ప్రకారం ఈ సోలార్ పరికరాలను ఆదివాసి గిరిజనులను మధ్యపెట్టి మైదాన ప్రాంతాలకు తీసుకువెళ్లి భారీ ఎత్తున అమ్మకాలు జరిపారని ఇందులో కీలకంగా పాత్ర వహించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఈ సోలార్ బ్యాటరీలు అన్ని కాకినాడ ప్రాంతానికి తరలిపోయాయని ఆయన అన్నారు విద్యుత్ శాఖ అధికారులు ఏ ఏ ప్రాంతాలలో సోలార్ పరికరాలు పోయాయో పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయడం జరిగిందని అయితే దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. సోలార్ బ్యాటరీల కుంభకోణంపై పోలీసులు సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నిజం నిగ్గు తేల్చాలని ఆయన కోరారు.

నకిలీ ధ్రువపత్రాలతో భూ ఆక్రమణలు

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలం సున్నంపాడు గ్రామానికి చెందిన కంగల వెంకటేశ్వర్లు, మద్దులూరు గ్రామానికి చెందిన కత్తుల సోమిరెడ్డి, లింగారెడ్డిలు అయిన గిరిజన రైతుల భూములను అక్కిస బాలు అనే వ్యక్తి తమ భూములను కూరగాయల పండించుటకు లీజు అగ్రిమెంట్ రాయించుకొని మరో గిరిజన పేరిట భూమి నకిలీ ధ్రువపత్రాలు తయారు చేయించాడు. గిరిజన రైతులైన మమ్ములను భూమిలోకి రాకుండా ఆధిపత్యం చేలాయిస్తున్నాడని బాధితులైన కంగల వెంకటేశ్వర్లు, కత్తుల సోమిరెడ్డి, లింగారెడ్డిలు ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కన్నీరు మున్నీరయ్యారు. అధికారుల కు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు గిరిజన రైతులమైన మాకు న్యాయం చేయకుండా భూహక్కు దారులమైన మాపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్కిస బాలు అతని అనుచరులపై కఠిన చర్యలు తీసుకొని బాధితులమైన మాకు న్యాయం చేకూర్చాలని మీడియా ద్వారా కోరడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొడియం కన్నపుదొర, పోడియం శ్రీనుబాబు, కంగల రాజేశ్వరి, శ్రీదేవి, టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ఫౌండర్, చైర్మన్ వలి భాస్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు చురుకుగా చేయాలి : బిజెపి

విశాలాంధ్ర-చింతూరు : బిజెపి సభ్యత్వ నమోదు చురుకుగా చేయాలని ఆజిల్లా నాయకులు కోరారు. చింతూరు మండల కేంద్రంలో ఆదివారం 11మండలాల ముఖ్య నాయకులు, పార్టీ సభ్యత్వ నమోదు, క్రియా శీల కార్యకర్తలు, మండలకమిటీ, వేర్పాటు, శక్తి కమిటీలు, భూత్, కమిటీ ల పర్యవేక్షణ,ఏర్పాటుల కొరకు, జిల్లా ఎన్నికల సహ ప్రముఖ్, నోముల రామారావు, అధ్యక్షతన సమావేశం జరిగింది, ఈ కార్య క్రమ ముఖ్య జిల్లా ఎన్నికల నిర్వాహకులు, మట్టా గంగయ్య గారు, జిల్లా ప్రెసిడెంట్ పాంగి రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, పాయం వెంకయ్య, రాష్ట్ర కార్య దర్శి, శాంతకుమారి, జిల్లా నాయకులు, బొజ్జి రెడ్డిగారు, స్వప్న కుమారి, అసంబ్లీ కన్వీనర్ బుల్లకొండల దొర,హాజరైనారు. కార్యకర్తలకు రానున్న కాలంలో పార్టీ భలోపేతం చేయుటకు, ముఖ్యంగా, పార్టీ కమిటీ ఏర్పాటు, మోర్చాల ఏర్పాటు, గ్రామల్లో భూత్ కమిటీలు ఏర్పాటు, చేయటం వలన గ్రామాలలో సమస్యలు తెలుసుకోవటం, వాటి సాధనకు పోరాటం చేయటం, రానున్న రోజుల్లో స్థానిక సంస్థలు, పంచాయతీ, ఎన్నికలలో మంచి ఫలితాలకు శ్రీ కారం చుట్టి, రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికకు, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు ప్రజలకు చేరువచేసి,ఏ జెన్సీలో బిజెపి పార్టీ ని ప్రభల శక్తి వంతం చేద్దాం, దానికి ప్రతీకార్య కర్త పనిచేసి రాష్ట్ర పార్టీ నిర్నిత గడువు లోపు, పూర్తి మండల కమిటీలు ఏర్పాటు చేయాలని, పదకొండు మండలనాయకులకు పిలుపు నివ్వటం జరిగింది. ఈ కార్య క్రమ పర్యవేక్షణ, చింతూరు మండల కన్వీనర్, రమణారెడ్డి,ముఖ్య నాయకులు, నామల శ్రీను, బోళ్ల ప్రసాద్, పెరమయ్య, నోముల సత్య నారాయణ, కరక పవన్, పాల్గొనినారు.

నామినేటెడ్ పదవులు ఇచ్చేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా భాజపా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆదివారం పార్వతీపురం లైన్స్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం నిన్నటిరోజున ప్రవేశపెట్టిన నామినేటెడ్ పదవులు విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ పార్వతీపురం మన్యం జిల్లాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి గుర్తించాలని ఆయన అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఈ ప్రాంతంలో ఉన్న మూడు పార్టీల కార్యకర్తలు, నాయకులు జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు అహర్నిశలు ఎంతో శ్రమించారని, ఎస్టి, ఎస్సిలకు రిజర్వేషన్ల ప్రాతిపదికన ఉన్న ఈ జిల్లాలో బిసి నాయకులను గుర్తించి నామినేటెడ్ పదవులు ఇచ్చేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా మీడియా ముఖంగా కోరారు. ఇది కేవలం తన వ్యక్తిగత అభిప్రాయం అని స్పష్టం చేశారు.

ఈనెల 13న భామినిలో ఎస్సీ, ఎస్టీల చట్టాలపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం : ఈనెల 13న మన్యం జిల్లాలో భామినిలోని మోడల్ హైస్కూల్ నందు విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీల చట్టాల మీద ఏపీ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ (సిఐడి), విశాఖపట్నం రీజియన్ అదనపు ఎస్పి డాక్టర్ జి ఫ్రేమ్ కాజల్ ఆధ్వర్యంలో ఒక్క రోజు అవగాహనా వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా పోలీస్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ చట్టాల మీద పూర్తి అవగాహన కల్పించనున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు పింఛనుదారుల నెలవారీ సమావేశం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం సబ్ ట్రెజరీ పరిధిలో గల పింఛనుదారుల నవంబరు నెలవారీ సమావేశం సోమవారం ఉదయం 10-00 గంటలకు స్థానిక బెలగాం రైతు బజారు వెనుక గల ప్రభుత్వ పింఛనుదారుల సంఘ భవనంలో నిర్వహించడమగునని పార్వతీపురం రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి డి. గణపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశంలో గత నెల 27వ తేదీన గుంటూరులో జరిగిన రాష్ట్ర కార్యవర్గము నిర్ణయములను తెలియజేయడం జరుగునని, డిశంబరు నెలలో జరగబోవు అంతర్జాతీయ పింఛనుదారుల సమావేశము మరియు కార్తీక వనసమారాధను గూర్చి తెలియజేయడమగును. కావున పింఛనుదారులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకొని సమావేశమునకు హాజరై జయప్రదం చేయవలసినదిగా కోరారు.

పాడేరు నియోజకవర్గంలో తెదేపాను మరింత బలోపేతం చేయడమే లక్ష్యం

మామిడిపల్లిలో సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగిస్తున్న తెదేపా నాయకులు

విశాలాంధ్ర-చింతపల్లి: పాడేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగిస్తున్నామని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. కొత్త పాలెం పంచాయతీ పెద్ద పాకలు, మూలగొంది, మామిడిపల్లి గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఈప్రక్రియను వేగవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. లక్ష్యం కంటే ఎక్కువగా సభ్యత్వాల నమోదుకు కృషి చేస్తున్నామన్నారు.. అనంతరం కొత్తబందలో వంద మీటర్ల సిమెంట్ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తెదేపా నాయకులు మహేంద్ర, సుకుదేవ్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-పార్వతీపురం : మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు జోరుగా కొనసాగుతుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదేశాలు సూచనలు మేరకు పెద్ద ఎత్తున సభ్యత్వం చేయిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనుదేవి చంద్రమౌళి, గొరజాన చంద్రమౌళిలు తెలిపారు. ఆదివారంనాడు మండలంలోని సూడిగం గ్రామంలో రామ మందిరం వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ముందుకు వచ్చే 200 రూపాయలు చెల్లించి సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నట్లు తెలిపారు. సభ్యత నమోదు వల్ల జరిగే లాభాలను గూర్చి కూడా పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు వారి తెలిపారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నవంబర్ 8 నుంచి 14 వరకు ప్రజా పోరు

విశాలాంధ్ర-బలిజిపేట : ప్రజా సమస్యలను పరిష్కారం చేయడానికి నవంబర్ 8 నుంచి 14 వరకు ప్రజా పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దానిని జయప్రదం చేయండని సిపిఎం పార్టీ నాయకులు తెలిపారు. వారిఆధ్వర్యంలో ఆదివారం నాడు గోడపత్రికలను విడుదల చేసిఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసారు. నాయకులు యమల మన్మధరావు మాట్లాడుతూ విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని,ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీలు భర్తీ చేయాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, ఉద్యోగులు తొలగింపు విరమించుకోవాలని, మహిళలపై, మైనార్టీలపై, దళితులపై దాడులు అత్యాచారాలు అరికట్టాలనే తదితర డిమాండ్లతో ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భానుమూర్తి, బలరామ, సాంబమూర్తి, వేణు, వెంకటస్వామి, నల్ల ఈశ్వరరావు, త్రినాధతదితరులు పాల్గొన్నారు.

జాబ్ కార్డులు ఉన్న వారందరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

జనసేన మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు బుజ్జిబాబు, కృష్ణమూర్తి

విశాలాంధ్ర-చింతపల్లి : జాబ్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు వంతల బుజ్జిబాబు, కిముడు కృష్ణమూర్తి (పండు) అన్నారు. మండలం లోని చిన్నగెడ్డ గ్రామంలో ఉపాధి హామీ కూలీ రైతులు చిన్నగెడ్డ గ్రామస్తుల పిలుపు మేరకు ఆ శాఖ వీఆర్పీ పల్లవితో కలసి పొలాల వద్ద జరుగుతున్న ఉపాధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి పనులు చేస్తున్న కూలీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గత ఆగస్టు 23న గ్రామ సభలలో 83 రకాల పనుల ద్వారా రైతులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేశారన్నారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులను జాబ్ కార్డు కలిగివున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ కార్డులు లేకున్నా, ఉపాధి హామీ పథకం ద్వారా ఎవరికి ఏ పని కావాలన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందరికీ అందుబాటులో ఉండే ఆ శాఖ విఆర్పి, టెక్నికల్ అసిస్టెంట్ లను సంప్రదించాలని, లేని పక్షంలో త్మ దృష్టికి తీసుకు వస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన వారికి జాబ్ కార్డులు, ఉపాధి పనులు కల్పించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.

మార్షల్ ఆర్ట్స్‌తో మహిళలు, విద్యార్థిని, విద్యార్థులకు రక్షణ కవచం

ప్రతి ఒక్కరూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించిన బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షుడు రాజారావు

విశాలాంధ్ర-చింతపల్లి : మార్షల్ ఆర్ట్స్ మహిళలు, విద్యార్థిని, విద్యార్థులకు రక్షణ కవచమని బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో ఇటీవల గాయపడి కరాటే క్లబ్ లో విశ్రాంతి తీసుకుంటున్న స్థానిక కరాటే అసోసియేషన్ స్టూడెంట్స్ కోఫో ఖాన్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్స్ట్రక్టర్, ఎగ్జామినార్ బాకూరు పాండురాజును, ఆ పార్టీ సీనియర్ నాయకుడు గంగయ్య, రాష్ట్ర నాయకురాలు, మతం పంచాయతీ సర్పంచ్ మతం శాంత కుమారి తో కలసి పరామర్శించి, కరాటే క్లబ్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమల వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు, విద్యార్థిని, విద్యార్థులకు, ఆత్మ రక్షణార్థమై మార్షల్ ఆర్ట్స్ అనేది అత్యవసరమన్నారు. ప్రతి ఒక్కరు ఈ విద్యను అభ్యశించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శరబ వేమన్న, కరాటే క్లబ్ కరాటే ఇన్ స్ట్రక్టర్స్ యెదల స్టాలిన్, పాంగి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా ఉపాధి హామీ పనులకు ప్రణాళికలు

బలపం సర్పంచ్ రమేష్‌నాయుడు

విశాలాంధ్ర-చింతపల్లి : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గ్రామసభల ఆమోదంతో మొదలవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను జాబ్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బలపం సర్పంచ్ కె రమేష్ నాయుడు అన్నారు. ఉపాధి హామీ పనుల గుర్తింపులో భాగంగా బలపం పంచాయతీలో ఉపాధి హామీ ఉద్యోగులు ఏర్పాటుచేసిన రెండవ గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టనున్న పనులను గుర్తించి, గ్రామసభల ఆమోదంతో వాటికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. గిరి రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు చేపట్టదలిస్తే గ్రామసభలలో వాటికి సంబంధించి గ్రామసభ తీర్మానంలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చెక్ డ్యామ్ ల మరమ్మత్తు పనులు, టెర్రాసింగ్, రాతి కట్టు, పశువుల శాలలు, కోళ్ల పెంపకం వంటి వివిధ రకాల పనులు చేపట్టవచ్చన్నారు. ఇప్పటివరకు జరిగిన గ్రామ సభలలో ఆమోదించిన పనులను త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఈసి మధుసూదన్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ కోటి, టింబ్రు, జి.మోహన్ ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

రెండు రోజులపాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ కమిషనర్ క్షేత్రస్థాయి పర్యవేక్షణ

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య సేవలను మరింత మెరుగువరచుటకు రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లా పర్యటన చేయనున్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దా కె విజయ పార్వతి తెలిపారు. వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కమిషనర్ వి కరుణ, రాష్ట్రస్థాయి జాయింట్ డైరెక్టర్లు సోమ, మంగళ వారాలు రెండు రోజుల పాటు జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి పరిశీలించనున్నారని చెప్పారు.ఈపర్యటనలో ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, మందులు, పరికరాలు, సిబ్బంది సమర్థత వంటి అంశాలను పరిశీలించి అవసరమైన మెరుగుదలకు సంబంధించిన సూచనలు ఇస్తారని ఆమె చెప్పారు. ఈ పర్యవేక్షణ ద్వారా జిల్లా ప్రజలకు మరింత నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నారని ఆమె తెలిపారు. ఈ పర్యటన జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ పర్యవేక్షణ ద్వారా గుర్తించబడిన సమస్యలను పరిష్కరించి, జిల్లాలో ఆరోగ్య రంగంలో మరింత సమర్థవంతమైన సేవలను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఇంచార్జి అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మంతిని వినోద్ కుమార్ తెలిపారు.

ప్రతి మండలంలో ఒక మహిళా పారిశ్రామికవేత్త దిశగా అడుగులు

విశాలాంధ-పార్వతీపురం : జిల్లాలోని ప్రతి మండలం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనే దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తుంది. అందులో భాగంగా వెలుగు సహకారంతో కంచు, గొర్రెలు, పసుపు, జీడిపప్పు, పూలు, కూరగాయలు, కొండ చీపుర్లు తదితర యూనిట్లు స్థాపనకు వన్ ధన్ వికాస కేంద్రాలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. జీవనోపాధుల్లో భాగంగా మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచేందుకు, ప్రతి మండలం నుంచి ఒక మహిళా పారిశ్రామికవేత్త రావాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పలు సమావేశాలు నిర్వహించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అందులో

భాగంగా ప్రతి మండలంలో ఒక వీడీవీకెను ఏర్పాటుచేసి, కేంద్రాల్లో తయారైన ఉత్పత్తులకు ఆకర్షనీయమైన ప్యాకింగుతో పాటు మార్కెటింగ్ సదుపాయం కల్పించేలా చర్యలు చేపట్టారు. అన్ని వన్ ధన్ వికాస కేంద్రాల్లో మహిళలు తయారుచేస్తున్న ఉత్పత్తులకు ఒకే రకమైన ప్యాకింగ్ చేసి, వాటికి బ్రాండింగ్ కల్పిస్తూ, అంతర్జాతీయ మార్కెటింగ్ సదుపాయం దిశగా కృషి చేస్తున్నారు. ఇప్పటికే కంచుతో చేసిన వస్తువులకు, జీడిపప్పుకు మంచి గిరాకీ వుంది. పసుపుకు కూడా జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉంది. గొర్రెల వ్యాపారం కూడా లాభసాటి దిశగా ముందుకువెళు ్తుంది. పసుపు, జీడీ, కంచు, ఇతరత్రా చిన్నతరహా పరిశ్రమల ద్వారా ప్రతి స్వయం సహాయక సంఘం పైకి రావాలని కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఆకాంక్షిస్తున్నారు. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న తక్కువ వడ్డీకే రుణాలు, రాయితీలు ఇతరత్రా ప్రోత్సాహంతో మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆశిద్దాం మరి.

అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ వారోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-కురుపాం : అటవీశాఖ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు లో భాగంగా పారెస్ట్ రేంజు అధికారి గంగరాజు సెక్షన్ ఆఫీసర్ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణ సమయంలో ప్రాణాలు కోల్పోయి అమరులైన అటవీ శాఖ అధికారులు ప్రాణత్యాగం విలువైన దని అన్నారు. విధినిర్వహణలో సిబ్బంది ఖచ్చితంగా ఉండాలని ఎలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా పనిచేయాలని సూచించారు.

చాపురాయి జలవిహారిలో పర్యాటకులు తాకిడి

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : కార్తీక మాసం ప్రారంభం కావడంతో మండలంలోని పర్యాటక కేంద్రమైన చాపురాయి జల విహారి లో ఆదివారం అధిక సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. దీంతో చాపరాయి జలపాతం పర్యాటకులతో కిటకిటలాడింది. ఇక్కడ సందర్శించిన పర్యాటకులు జలపాతంలో స్నానాలు ఆచరిస్తూ ఆనందంగా గడిపారు. గార్డెన్ లో ఫోటోలు, సెల్ఫీలు సహజ సహజ సిద్ధ ప్రకృతి అందాలను పర్యాటకులు వారి కెమెరాలకు బంధిస్తూ ఆనందంగా గడిపారు. జలపాతం నుంచి అరకు ప్రధాన రహదారి లోనున్న చెట్టు నీడల్లో వనభోజనాలు చేసి ఆటపాటలతో సందడి చేశారు.

కిడారి, దొన్నుదొర నియామకంపై హర్షం

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండో జాబిత చైర్మన్ల నియామకంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ కు జిసిసి చైర్మన్, అరకు ఇన్ఛార్జి దొన్నుదొరకు విజయనగరం ఏపీ ఆర్టీసీ జోన్ రీజనల్ చైర్మన్లుగా నియామకంపై ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు, మాజీ సర్పంచులు ఆనందరావు, సుబ్బారావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కొములనాయుడు హర్షం వ్యక్తం చేశారు. అరకు నియోజకవర్గంలో నాయకులకు ఉన్నత పదవులు కేటాయించడం అభినందనీయమని చెప్పారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి నాయకుడికి గుర్తింపు ఉంటుందని, గిరిజన ప్రాంత అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యపడుతుందని వారు అన్నారు. అరకు నియోకవర్గంలో పార్టీ మరింత బలోపేతానికి వారి సమన్వయంతో కృషి చేస్తామని వారు చెప్పారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

- పాఠశాల రోజులను గుర్తు చేసుకున్న 1987-88 బ్యాచ్ విద్యార్థులు

- నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని భావోద్వేగానికి గురైన స్నేహితులు

విశాలాంధ్ర-చింతపల్లి : పదవ తరగతిలో కలసి చదువుకున్న పూర్వ విద్యార్థులు 37ఏళ్ల తర్వాత ఆదివారం ఆత్మీయంగా కలుసు కున్నారు. 1987-88 సంవత్సరంలో తాము విద్యనభ్యసించిన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని నాటి తరగతి గదిలో కూర్చుని పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసకుని స్నేహితులందరూ భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని స్థానిక పంచాయితీ మల్లవరం గ్రామంలో ఆట పాటలతో సందడి చేశారు, అనంతరం ఏర్పాటు చేసుకున్న వనభోజనాలను ఉత్సాహభరిత వాతావరణంలో ఆరగించి, స్నేహితులంతా హృదయ భారంతో తమ తమ గ్రామాలకు, గృహాలకు బయలుదేరారు.

నీటి సంఘం ఎన్నికలకు కూటమి నాయకులందరూ సిద్ధంగా ఉండాలి

విశాలాంధ్ర-కొమరాడ : త్వరలో జరగబోయే నీటి సంఘం ఎన్నికలకు కూటమి నాయకులందరూ సిద్ధంగా ఉండాలంటూ ఆదివారం సివిని పంచాయతీ ఆర్కే వాటర్ ఫాల్స్ దగ్గర తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర పాత్రుడు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో జరుగుతున్న జాప్యం, మండలంలో మూడు పార్టీలు కలిసి వెళ్ళలిసిన ఇతర అంశాలు సమావేశంలో పై పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, గుళిపల్లి సుదర్శన్‌రావు పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మధుసుధనరావు అరకు తెలుగు రైతు అధ్యక్షులు, దేవకోట వెంకటనాయుడు, సీనియర్ నాయకులు పొట్నూరు వెంకట నాయుడు బురిడీ వేణుగోపాల్, మారిశెర్ల సింహచలంనాయుడు వప్పంగి రాఘవేంద్ర రావు,మరడాన కృష్ణము నాయుడు, బిడ్డీక తమ్మయ్య, మరడాన తిరుపతి నాయుడు, పడాల హరి ప్రసాద్, అధికారి వేణు, కుమ్మరి గుంట, సర్పంచ్ గొర్లి లక్ష్మణ రావు,మజ్జి కిరణ్, అధికారి రాజశేఖర్, హిమరక బలరాం తెనాలజగదీశ్, మరడాన కిషోర్, జనసేన మండల కన్వీనర్, తెంటు శ్రీకర్, గార గౌరీ శంకర్, వాన ఉపేంద్ర, బీజేపీ మండల కన్వీనర్ ద్వారపు రెడ్డి సురేష్, కేతిరెడ్డి అచ్చుతరావు, నీరస శ్రీనివాసరావు, గండి కృష్ణము నాయుడు, బత్తిల శ్రీనివాసరావు, పలు హోదాలలో వున్న నాయకులు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అటవీ అమరవీరుల దినోత్సవం

విశాలాంధ్ర-చింతూరు : అటవీ అమరవీరుల దినం సందర్భంగా విధి నిర్వహణలో అశువులుబాసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ వారిని గూర్చి మాట్లాడటం జరిగినది. చింతూరు గ్రామంలో అటవీ శాఖ సిబ్బంది తో ర్యాలీ జరిపినారు. ఈ సందర్భంగా చింతూరు డివిజనల్ అటవీ శాఖ అధికారిణి మాట్లాడుతూ విధి నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకుని అటవీ సంరక్షణలో మన వంతు బాధ్యత నిర్వర్తించాలని చెప్పినారు. ప్రకృతిని అందులో ఉన్న జీవవైవిద్యాన్ని కాపాడుతూ అడవులను అందులో ఉన్న వన్యప్రాణులను రక్షిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు పాల్గొనినారు. డిఎఫ్ఒ. ఎం.భభిత, చింతూరు క్షేత్రాధికారి శ్రీ అజాద్, ఇతర సిబ్బంది పాల్గొని విధినిర్వహణలో ప్రాణాలు అర్పించిన సిబ్బందికి ఘన నివాళులు అర్పించినారు.

మన్యంలో పర్యాటకుల సందడి

విశాలాంధ్ర-సీతంపేట : మన్యంలో ఆదివారం పర్యాటకులు సందడి చేశారు. మెట్టుగుడా జలపాతం, సున్నపుగెడ్డ, బేన్నరాయి జలపాతం, ఎన్టీఆర్ పార్క్, ఆడలి వ్యూ పాయింట్ వంటి పర్యాటక ప్రదేశాల్లో పర్యాటకులు సందడి చేశారు. కార్తీక మాసం సందర్భంగా టూరిజం ప్రదేశాల్లో పర్యాటకలు వివిధ ప్రాంతాల నుండి ఒడిస్సా నుండి మరియు వివిధ పాఠశాలల, కళాశాలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో పర్యాటక ప్రాంతాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.



ఇళ్లలోకి 13-ఎల్ కాలువ నీటి ప్రవాహం

విశాలాంధ మక్కువ నవంబర్ 10 మండలంలోని వెంగళరాయసాగర్ పరిధిలో 13 ఎల్ కాలువలో నీటి ప్రహహ పరిస్థితి చూస్తే వింతగా ఉంటుంది ఖరీఫ్ సీజన్లో రైతులు అష్ట కష్టాలు పడిన ఒక్క నీటి పట్టు కూడా ప్రవహించని ఈ కాలువలో ఖరీఫ్ చివరి కాలంలో మాత్రం మిగులు జలాలంతా ఈ కాలవకుండా ప్రహరించడంతో రైతులు ఆవేశానికి గురవుతున్నారు మిగులు నీరు ఈ కాలువలో విడిచి పెట్టడం వలన ఆయకట్టు శివారు గ్రామాలైన కోన గోపాలపురం ప్రజలకు అవస్థలు తప్పడం లేదు కాలువను సక్రమంగా లేకపోవడంతో వృధాగా వస్తున్న నీరు కాలనీలో ఇళ్లల్లో నీరు చేరడంతో కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు వడ్రంగి శ్రీకాంత్ ఇంట్లోకి నీరు చేరడంతో వడ్రంగి సామాన్లు మొత్తం తడిసి ముద్దయిందని శ్రీకాంత్ ఆవేదన వ్యక్తపరిచారు అదే విధంగా ఇళ్లల్లో నీరు చేరడం వల్ల విషపురుగులు వస్తున్నాయని భయాందోళన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి 13 ఎల్ కాలువ నీరు రాకుండా అడ్డుకట్ట వేయాలని రైతులు కోరుతున్నారు అదేవిధంగా వరిసెలు కోత సమయంలో ఇలా నీరు రావడం వలన రైతులు అగ్రహారం చెందుతున్నారు.

ఈనెల 12న జరిగే దండోరా సమావేశాన్ని జయప్రదం చేయాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చిన్నబాబు

విశాలాంధ్ర-గంగవరం : దండోరా ఉద్యమకారుడు అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ ఆదేశాల అనుసరించి ఈనెల 12వ తేదీన రాజవొమ్మంగిలో జరిగే దండోరా సమావేశానికి మాదిగ సోదరులంతా పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు నిడమర్తి చిన్నబాబు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా సుప్రీంకోర్టు నందు తీర్పు వచ్చిన సందర్భంగా రాష్ట్రంలో అన్ని జిల్లాలలో తీర్పు యొక్క సారాంశాన్ని భవిష్యత్తు ప్రణాళికను గూర్చి సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాజవొమ్మంగి లో ఈ నెల 12వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా సమావేశం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా ఉత్తర కోస్తా,ఆంధ్ర జిల్లాల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, కన్వీనర్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ, పాల్గొంటారని తెలిపారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అల్లూరి జిల్లా లో డివిజన్, మండల, గ్రామస్థాయి లోగల మాదిగ, మాదిగ ఉప కులాలు కు చెందిన ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. ఏబిసిడి వర్గీకరణ వల్ల ఏజెన్సీలో మాదిగలకు రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులు ఏ విధంగా పొందాలి అనే విషయంపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు.

ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి 'సిరిమాను' సంబరాలు

విశాలాంధ్ర-మక్కువ : పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామం పవిత్ర గోముఖీ నదీ తీరమున వెలసిన ప్రముఖ ఇలవేల్పు, కోరిన కోర్కెలుతీర్చే కల్పవల్లి, ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవతగా వెలుగొందుతున్న శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి 'సిరిమాను' సంబరాలు జాతర ఉత్సవములు సుమూర్తములను (జాతర తేదీలను) ఈ రోజు అనగా తే 10-11-2024ది ఆదివారం శ్రీపోలమాంబ అమ్మవారి చదురుగుడి మండపం నందు ఆలయ కార్యనిర్వహణాధికారి, గ్రామ పెద్దలు, ఆలయ రివున్నాయులు, సేవకులు, ఆసాధీలు సమక్షంలో నిర్ణయించడమైనది. తే 23-12-2024 ది సోమవారం శ్రీపెద్దమ్మవారి సనప చాటింపు. జరుగును అదేవిధంగాతే 30-12-2024ది సోమవారం శ్రీపెద్దమ్మవారిని గ్రామంలోనికి కొనితెచ్చుట. తే 6-1-2025ది సోమవారం తోలేళ్ల ఉత్సవం

తే 7-1-2025 ది మంగళవారం ప్రధాన ఉత్సవం.

తే 8-1-2025 ది బుధవారం శ్రీ పెద్దమ్మ వారి అనుపోత్సవం... శ్రీ చిన్నమ్మవారు పండగ చాటింపు.

తే 13-1-2025ది సోమవారం శ్రీచిన్నమ్మవారిని గ్రామంలోనికి తెచ్చుట.

తే 27-1-2025 ది సోమవారం తోలేళ్లు ఉత్సవం.

తే 28-1-2025 ది మంగళవారం శ్రీ అమ్మవారి "సిరిమాను" ఉత్సవం.

తే 29-1-2025 ది బుధవారం అనుపోత్సవం.

తే 4-2-2025 ది మంగళవారం "మారు"జాతర .

తే 11-2-2025ది మంగళవారం 3వ మంగళవారం.

తే 18-2-2025 ది మంగళవారం 4వ మంగళవారం.

తే 25-2-2025 ది మంగళవారం 5వ మంగళవారం.

తే 4-3-2025 ది మంగళవారం 6 వ మంగళవారం.

తే 11-3-2025 ది 7 వ మంగళవారం.

18-3-2025 ది 8 వ మంగళవారం.

25-3-2025ది 9 వ మంగళవారం.

1-4-2025 ది 10 వ మంగళవారం.

గమనిక: తే 1-4-2025 ది మంగళవారం 10 వ మంగళవారం చండీ హోమం మరియు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వి.వి. సూర్యనారాయణ, వెధుళ్ళ సింహాచలమమ్మ, తీళ్ల పోలినాయుడు, అల్లు వెంకటరమణ, పూడిదాలి నాయుడు, అక్యాస తిరుపతిరావు, పసంతల భాస్కర రావు, గంజి కాశినాయుడు, అక్యాన నరసింగ రావు, గిరడ శ్రీనివాసరావు నైదాన తిరుపతి రావు, మద్ది రాము, గొట్టాపు కృష్ణ, తీళ్ల తిరు తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా నిర్లక్ష్యం

కొండరెడ్లకు పెన్షన్ ఇప్పించడంలో బాధ్యతారాహిత్యం

నిరక్షరాస్యులే కదా అని గాలికొదిలేసిన అధికారులు

విశాలాంధ్ర-కూనవరం : వారంతా అమాయక కొండరెడ్లు. చదువురాదు. మాకు ఇది కావాలని నోరుతెరిచి అడగడం కూడా తెలియదు.మీకు అన్ని వసతులు కల్పిస్తాం, మీ పిల్లలకు చదువులు చెప్పిస్తాం,మీకు ఇళ్లు కట్టేస్తాం, మిమ్మల్ని కంటికి రెప్పలా చూసుకుంటాం అనిఅంటే అధికారుల మాటలు నమ్మి తాముండే కొండదిగి ఊరికి దూరంగా అడవితల్లి చెంతనే తలదాచుకుంటున్న అభాగ్యులను క్రమక్రమంగా పట్టించుకోవడం మానేశారు.వాళ్ల అభివృద్ధి కోసమే ఏర్పాటు చేసిన ఐటీడీఏ పైడిగూడెం ఫామ్ హౌస్ లో నివాసం ఉంటున్న కొండరెడ్ల జీవన చిత్రంపై మరింత దృష్టి పెట్టాల్సి ఉంది.ఫోటో నెంబర్ 1.ఈమె పేరు చదల భూములమ్మ.పుట్టుకతోనే కాలు వంకరపోయి అంగవైకల్యం ఉంది.ఈమె వయసు ఇప్పుడు 46 సంవత్సరాలు.ఇంతవరకు పెన్షన్ కోసం దరఖాస్తు చేయలేదు.ఎందుకంటే ఎలా చేయాలో తెలియదు.ఎవరిని అడగాలో తెలియదు.ఇంట్లో చదువుకున్న వాళ్ళుఎవరూ లేరు.గతంలో పనిచేసిన వాలంటీర్లు గాని అధికారులు గాని ఎవరూ బాధ్యత తీసుకోలేదు. ఫోటో నెంబర్ 2.ఈమె పేరు చదల చెల్లెమ్మ. భర్త చనిపోయి మూడు సంవత్సరాలు అయింది.భర్త డెత్ సర్టిఫికెట్ కూడా ఉంది.

చెల్లెమ్మకి ముగ్గురు కూతుళ్లు,ఒక కొడుకు.కానీ వితంతు పెన్షన్ రావట్లేదు. రంపచోడవరం వెళ్లాలంటే వాళ్ళ ఆర్థిక స్తోమతకి వాళ్ళకి తెలివికి మించినపని. వాళ్లు స్వతహాగా వెళ్లి రాలేరు.కారణం ఒకటే..బాధ్యత తీసుకునే అధికారి లేకపోవడం.ఫోటో నెంబర్ 3.ఈ వృద్ధుడి పేరు కథల తమ్మిరెడ్డి.వయస్సు 62 సంవత్సరాలు. వృద్ధాప్య పెన్షన్ ఇప్పించమని విశాలాంధ్రని అడుగుతున్నాడు. కానీ ఈ వృద్ధుడికి తెలియని విషయం ఏమిటంటే.. ఒక సమస్యని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వరకే విశాలాంధ్ర పని, ఆ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత తీసుకొనే అధికారి కూడా ఉండాలని పాపం తమ్మిరెడ్డికి తెలియదు. అలాంటి అధికారులు లేనప్పుడు మీడియా ఎంత మొత్తుకున్నా, ఎన్నేళ్లయినా సమస్య సమస్యగానే ఉంటుంది.